ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet Edition
మంగళవారం 26 నవంబరు 2024
www.prajaaswaramdaily.com
2 pm

# మహిళా సాధికారిత నవశకాన్ని ప్రారంభించుకున్నాం

**రాజ్యాంగ రచనలో భాగస్వామ్యులను స్మరించుకోవాలి**
**సమాజానికి ములస్తంభం వంటిది రాజ్యాంగం**
**రాష్ట్రపతి ముర్ము**
**రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా..**
**స్మారక పోస్టల్ స్టాంప్ విడుదల**
**హాజరైన ప్రధానీ, ఉపరాష్ట్రపతి, లోక్ సభ స్పీకర్, లోక్ సభ, రాజ్యసభ సభ్యులు**




న్యూఢిల్లీ: దీంతో ప్రజాస్వామ్యంలో మహిళా సాధికారిత నవ శకాన్ని ప్రారంభించుకున్నామని అన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో ముఖ్య పాత్ర పోషించి 15 మంది నారీమణుల సేవలను రాష్ట్ర పతి ముర్ము గుర్తుచేసుకున్నారు. రాజ్యాంగ నిర్మాణంలో ముఖ్య పాత్ర పోషించి 15 మంది నారీమణుల సేవలను గుర్తుచేసుకున్నారు. మన దేశ రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పాత పార్లమెంట్ ప్రాంగణంలోని సెంట్రల్ హాల్‌లో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమం లో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సహా లోక్‌సభ, రాజ్యసభ సభ్యులంతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముర్ము ప్రసంగించారు. సమాజానికి రాజ్యాంగం మూలస్తంభం వంటిదని కొనియాడారు. దేశ ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 75 ఏళ్ల క్రితం ఇదేరోజున రాజ్యాంగం ఆమోదం పొందిందన్నారు. ఇది మన పవిత్ర గ్రంథం, ప్రజాస్వామ్య, గణతంత్ర సూత్రాల ఆధారంగా రాజ్యాంగ రూపకల్పన జరిగిందన్నారు. రాజ్యాంగానికి రాజేంద్రప్రసాద్, అంబేడ్కర్ మార్గనిర్దేశం చేశారన్నారు. రాజ్యాంగ రచనలో భాగస్వాములను స్మరించుకోవాలన్నారు. అంతకుముందు రాజ్యాంగానికి సంబంధించిన రెండు పుస్తకాలు, 75 వసంతాలకు గుర్తుగా స్మారక పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు.

**అది ముప్పు: ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్**

దేశం కంటే వ్యక్తిగత విశ్వాసాలకు ప్రాధాన్యం ఇస్తే.. మనం సాధించుకున్న స్వాతంత్ర్యం ప్రమాదంలో పడుతుందన్నారు.. గందరగోళం సృష్టించడాన్ని ఒక వ్యూహంగా అమలు చేస్తే.. ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. అంతకుముందు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడారు. నాడు రాజ్యాంగ సభలో సభ్యులు గౌరవంగా అభిప్రాయాలు పంచుకున్నారని, అదే సంప్రదాయాన్ని మనమంతా కొనసాగించాలని సూచించారు.

# మూలస్తంభం మన రాజ్యాంగం




**అందరికీ రాజ్యాంగ ఫలాలు**
**మహనీయుల ఆశయాలను కొనసాగిద్దాం**
**సీఎం రేవంత్**

హైదరాబాద్ : దేశ పౌరులకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా ప్రజలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "భారత రాజ్యాంగ దినోత్సవ" శుభాకాంక్షలు తెలియజేశారు. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి మార్గనిర్దేశనంలో అందించిన రాజ్యాంగ ఫలాలు ప్రజలందరికీ అందాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పమని సీఎం గారు చెప్పారు. 1949 నవంబర్ 26 న రాజ్యాంగాన్ని ఆమోదిస్తూ తీసుకున్న నిర్ణయంతో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా పరిఢవిల్లుతోందని అన్నారు. దేశాన్ని సమున్నతంగా నిలబెట్టిన రాజ్యాంగ నిర్మాతలను సంవిధాన్ దివస్ రోజున స్మరించుకోవడమే కాకుండా రాజ్యాంగ విలువలు కాపాడుతూ ఆ మహాశయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ నిరంతరం పనిచేయాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. నిత్యం మన హక్కులు, బాధ్యతలను గుర్తుచేస్తూ అందరికీ సమానావకాశాలతో ప్రగతిపథంలో బాటలు వేయడానికి నిత్యస్ఫూర్తిగా నిలిచే మూలస్తంభం మన రాజ్యాంగం అని ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు.



**సీఎం రేవంత్‌లో నిస్పృహ, అసహం**
**పిచ్చి నివేదికలు విడుదల**
**ముఖ్యమంత్రిది అవగాహన రాహిత్యం**
**మాజీ మంత్రి కేటీఆర్**

# మేము రెడ్ సిగ్నల్ వేస్తే..
# మీరు రెడ్ కార్పెట్ పరిచారు

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డిలో నిస్పృహ, అసహం పెరిగాయని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్లో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో అదానీకి ఇచ్చిన పనులంటూ పిచ్చి నివేదిక విడుదల చేశారన్నారు. అవగాహన రాహిత్యంతో సీఎం మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. అదానీ కలిసి కొన్ని ప్రతిపాదనలు ఇస్తే కేసీఆర్ తిరస్కరించారన్నారు. అదానీకి మేము రెడ్ సిగ్నల్ ఇస్తే మీరు రెడ్ కార్పెట్ వేస్తున్నారని న్నారు. గత ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుని ఉంటే వాటినికూడా రద్దు చేయాలన్నారు.

**జాతీయ రహదారుల ప్రాజెక్టు రాష్ట్రప్రభుత్వం ఇస్తుందా?**

జాతీయ రహదారి ప్రాజెక్టు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిందని ఆరోపించారన్నారు. మొన్నటి వరకు ఎంపీగా పనిచేశావని జాతీయ రహదారుల ప్రాజెక్టులు రాష్ట్రప్రభుత్వం ఇస్తుందా? అని ప్రశ్నించారు. కేంద్రమంత్రి గడ్కరి ఇక్కడ పనిచేస్తున్నారా? అక్కడపనిచేస్తున్నారా?.. ఎంత మూర్ఖంగా మొండిగా ప్రజల్ని తక్కువ అంచనా వేసి నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. మంత్రిత్వ శాఖ ఉపరితల రవాణాకు మంత్రి గడ్కరి.. ఆయన డిపార్ట్ మెంట్లు టెండర్లు పిలిచి దేశమంతా వర్కులు వచ్చియి.. ఇక్కడకూడా వచ్చాయన్నారు. ఇది మాకు అంటగట్టడం ఏమిటని ప్రశ్నించారు. రక్షణ శాఖ రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంటదా? అని అడిగారు. 750 కేవీ ట్రాన్సమిషన్ ప్రాజెక్టు ఇది కూడా మాది కాదు సెంట్రల్ గవర్నమెంట్ దేనని అన్నారు.

# మనమే నంబర్ వన్‌గా ఉండాలి

**మంత్రి తుమ్మల**
**జయశంకర్ వ్యవసాయ విద్యాలయం డైమాండ్ జూబ్లీ వేడుకలు**

హైదరాబాద్ : వ్యవసాయ విద్యాలయం డైమండ్ జూబ్లీ ఉత్సవాలు పురస్కరించుకొని ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక లోగో ఆవిష్కరించారు. సైఫాబాద్ హోం సైన్స్ కాలేజీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, రైతు సంక్షేమ చైర్మన్ కోదండ రెడ్డి, ప్రొఫెసర్ జయశంకర్ వర్సిటీ వీసీ జానయ్య, పలువురు అధ్యాపకులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో ప్రొఫెసర్ జయశంకర్ విద్యాలయం అగ్రస్థానంలో ఉండాలని మంత్రి తుమ్మల ఆకాంక్షించారు. డైమాండ్ జూబ్లీ ఉత్సవాలు ఒక బెంచ్ మార్క్ కావాలన్నారు. అగ్రభాగాన వర్సిటీ నిలపడానికి అవసరమైన ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు.



# మహారాష్ట్ర సీఎం పదవికి షిండే రాజీనామా


ముంబయి: మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏక్‌నాథ్ షిండే తన పదవికి రాజీనామా చేశారు. మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. మరోవైపు తదుపరి సీఎంపై స్పష్టత వచ్చేంతవరకు ఆపధర్మ ముఖ్యమంత్రిగా ఆయన వ్యవహరించనున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మొత్తం 288 స్థానాలకు గాను 234 స్థానాలతో మహాయుతి కూటమి ఘన విజయం అందుకుంది. ఈనేపథ్యంలో బీజేపీ నుంచే ముఖ్యమంత్రి అభ్యర్థి ఉండాలని ఆ పార్టీ అధిష్ఠానం అంటుండగా.. ఏక్‌నాథ్ షిండేనే కొనసాగించాలని శివసేన పట్టుబడుతోంది.



# ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్‌కు అస్వస్థత

**ఎసిడిటీ సమస్యతో ఆస్పత్రిలో చేరినట్లు ఆర్బీఐ ప్రతినిధి వెల్లడి**

ముంబయి : ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ అస్వస్థతకు గురయ్యారు. ఎసిడిటీ సమస్యతో బాధపడుతున్న ఆయన చెన్నై లోని ఒక కార్పొరేట్ ఆస్పత్రిలో చేరినట్లు ఆర్బీఐ అధికార ప్రతినిధి తెలిపారు. వైద్యుల బృందం పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే ఆస్పత్రి నుంచి డిశ్చార్జి కానున్నట్లు తెలిపారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆర్బీఐ అధికార ప్రతినిధి తెలిపారు.



# సినీ నటుడు శ్రీతేజ్‌పై కేసు

**పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడని ఫిర్యాదు**

హైదారాబాద్ : సినీ నటుడు శ్రీతేజ్‌పై కూకట్‌పల్లి పీఎస్‌లో కేసు నమోదైంది. పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడని యువతి ఫిర్యాదు చేసింది. గతంలోనూ కూకట్‌పల్లి పీఎస్‌లో శ్రీతేజ్‌పై కేసు నమోదైంది. మరో మహిళతో శ్రీతేజ్‌కు వివాహేతర సంబంధం విషయం తెలిసి గుండెపోటుతో మహిళ భర్త మృతిచెందాడు. మాదాపూర్ పీఎస్‌లో మృతుడి కుటుంబ సభ్యులు అప్పుడు ఫిర్యాదు చేయడం విదితమే.

